# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 21 పేజీలు - 6 ఆదివారం 15 డిసెంబర్ 2024


## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది

● అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 14:** ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీ నేరాలకు కూడా రాజధానిగా మారిందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయన్నారు. మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమన్నారు. ఢిల్లీలో బాంబు బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ శాంతిభద్రతలపై తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యను వివరించేందుకు తనకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలోనే అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని విమర్శించారు.

## సిసి రోడ్డు డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్14:** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44 మరియు 46 డివిజన్ల పరిధిలో సుమారు 4కోట్ల 80 లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



● గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం

● ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు

● ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం

● గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం ● గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం ● గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 14:** ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థి. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్?ఛానల్? ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

## ఓరియంట్ సిమెంట్ బిర్లా స్ట్రాంగ్ క్రీట్'ఫిట్ టుగెదర్' కార్యక్రమం





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),డిసెంబర్14:**ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్,డీలర్లు వారి బంధువులు,ఉద్యోగుల కోసం ఫిట్‌నెస్ సెషన్ ఫిట్ టుగెదర్'ని నిర్వహించింది.ఈ కార్యక్రమంతో ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. సర్టిఫైడ్ ట్రైనర్ శ్యామ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు శ్రీనిధి రాజ్,హరిచరణ్ రెడ్డి,అరుణ్,అభినయ్, రాజేష్,సుకుమార్,శ్రీధర్ వారి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వాటాదారుల శ్రేయస్సు పట్ల ఓరియంట్ సిమెంట్ నిబద్ధతను బలపరుస్తుంది.







## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధ భూమే..

● దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది

● అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు

● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

● సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!





**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 14:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతు న్నారు. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.తాజాగా బండి సంజ య్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావో ద్వేగాల యుద్ధ భూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి చెప్పుకొచ్చారు.

## ఇలాంటి ఘటనలు జరిగితే మీరు ఊరుకుంటారా రాహుల్‌జీ...?

- రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 14:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ చేపట్టిన కూల్చివేతలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు మీ కుటుంబంలో జరిగితే, అంగీకరించగలరా..? రాహుల్ గాంధీ జీ అని కేటీఆర్ అడిగారు. పట్టింపు, మానవత్వం లేని ప్రభుత్వాలే ఇలాంటి చర్యలకు పాల్పడుతాయి. తెలంగాణలో ఇంట్లో ఇద్దరు మహిళలు ఉండగానే.. బుల్డోజర్లతో ఆ ఇండ్లను కూలగొట్టారు. మరి వారి భౌతిక భద్రతకు ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పేదలకు ప్రేమ పంచుతాం అనడం అంటే ఇదేనేమో అని కేటీఆర్ విమర్శించారు.

## సూపర్ స్టార్ రజినీకాంత్ అవార్డు గ్రహీత డా.ఎన్ ఇందిర




2లో

# చెరకుపంటకి టన్నుకు రూ.1000/- బోనస్ అందించాలి

**• వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకి చెరకు రైతు సంఘం వినతి • యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి • కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం, పాత షుగర్ రికవరీ విధానం ఆధారంగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి**



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 14:** రాష్ట్ర ప్రభుత్వం చెరకు పంటకు టన్నుకు బోనస్ రూ.1000/- అందించాలని శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు, 2014 లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు, 2023-24 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని టన్ను కు రూ1000 బోనస్ ప్రకటించి రైతులకు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అని, తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తుల వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని వివరించారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూపంలో చెల్లించాలని అన్నారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ శాఖ పరిధిలో ఉందని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాతా భాస్కరరావు, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, యనమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్ మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్14:** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు.శనివారం 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామం నందు సుమారు 3కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్,డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం డివిజన్ పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ లబ్ధిదారులకు సుమారు 11లక్షల 1276 రూపాయల విలువ గల చెక్కులను మేయర్ సుధారాణి తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ రజినీకాంత్ అవార్డు గ్రహీత డా.ఎన్ ఇందిర

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్14:** కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్, హైదరాబాద్ లో సంఘ సేవకురాలు,రొమాంటిక్ సింగర్ డా.ఎన్ ఇందిర కి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సూపర్ స్టార్ రజినీకాంత్ అవార్డ్-2024 ను సినీ నటుడు,మా ఈసీ మెంబర్ చింతకుంట మాణిక్ రావు,హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డా.పివి.పి అజనీ కుమారి,వాణి సాహితీ సాంస్కృతిక సమితి జనరల్ సెక్రటరీ సత్యవాణి,తెలుగు లెక్చరర్ రేచర్ల శ్రీ లక్ష్మి,సంస్థ అధ్యక్షులు డా. ఆలూరి విల్సన్ ల చేతుల మీదుగా అందజేసి అభినందనలు తెలియజేశారు.




## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

**• జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి..**

**• రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు ప్రారంభం ..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 14:** క్రీడాకారులు క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి నెట్బాల్ పురషుల పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన క్రీడకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ధృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని గెలుపోటములతో పని లేకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలన్నారు.పది జిల్లాల నుండి 240 మంది క్రీడాకారులు వంద మంది అధికారులు స్థానిక నెల్లికుదురు పట్టణంలో జరుగుతున్న ఈ రాష్ట్రస్థాయికి క్రీడకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు .ఇక్కడ నుండి సెలక్షన్లు కాబడిన క్రీడాకారులను చతిస్గడ్ రాష్ట్రంలోని కోర్బా పట్టణంలో ఈనెల 22 నుండి 27తేదీ జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేనివిధంగా మహబూబాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం అని కొనియాడారు. క్రీడలకు సంబంధించినటువంటి ఏర్పాట్లు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వసతి భోజనం గెలుపొందిన వారికి ట్రోఫీలు మెడల్స్ అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలను నేర్చుకోవాలని గెలుపు ఓటములను సమాన స్థాయిలో స్వీకరించాలని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తులో మహబూబాబాద్ జిల్లాలో జాతీయస్థాయి క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టుఈ సందర్భంగా వెల్లడించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ స్థానిక ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య సోమారపు ప్రవీణ్ ఇమామ్ కొమురయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇళ్లకు ముగ్గు పోసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్14:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం ముగ్గు పోసే కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు.హసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ మంది లబ్బిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ కట్టిస్తూ బీసీల అందరికీ 5లక్షలు మరియు ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు 6లక్షల రూపాయలు ఇస్తుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.మీ మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారు అన్నారు.ఎవరు అధైర్య పడొద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు మరియు ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వదని ఎవరైనా డబ్బుల అడిగిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దశలవారీకా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఎమ్మార్వో,ఎంపీడీవో,అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ గురుకుల పాఠశాలలో ఏవో ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం వరంగల్ యూనియన్ తరపున ఐదవ తరగతి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ అధికార సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర కోశాధికారి రవీందర్, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, ఇతర సభ్యులు దేవేందర్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థులకు 80 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. నెక్కొండ తాసిల్దార్ రాజ్ కుమార్, మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మరియు రాష్ట్ర వ్యవసాధికా సంఘం వైస్ చైర్మన్ అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం తరపున అనేక కార్యక్రమాలు ఉద్యోగస్తుల యోగక్షేమాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు కూడా చేపట్టడంలో భాగంగా ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, తెలియజేశారు. విద్యార్థులందరూ సద్వినియోగపరుచుకొని కోరారు, తాసిల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ అధికార సంఘం సభ్యుల్ని అభినందిం చారు. ఈ దుప్పట్లు పంపిణీ చేయడాన్ని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## వైజ్ఞానిక పోటీల్లో రామ్ చరణ్ ప్రతిభ




**తొలిఅక్షరం/రామగిరి:** బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీ స్థానంలో నిలిచాడు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్టిపిసి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించాడు.జిల్లా కలెక్టర్ డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు. రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్ శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

# విద్య బోధన,నాణ్యతపరమైన భోజన వసతులను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుంది

**• వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్14:** ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేత్రుత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా హసన్పర్తి మండల పరిధిలోని తెలంగాణ రెసిడేషనల్ బాలికల పాఠశాలను సందర్శించి హాస్టల్ డార్మెట్రీస్ నీ పరిశీలించి అనంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన 40 శాతం ఛార్జిలను అమలును ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ శారదాదేవి పాఠశాలను,భోజనశాల,తరగతి గదులను, హాస్టల్ ను పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలోని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు.ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ సర్వింగ్ మెథడాలజీ ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలోని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు.స్టోర్జ్ లేఅవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్ డిస్ట్రిబ్యూషన్తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.అలాగే పాఠశాల నా సొంత నిధులతో ఫ్యాన్స్ విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తానన్నారు.అనంతరం మైనారిటీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,విద్యార్థులు,వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్, బ్యాగులను నిషేధించండి






**తొలి అక్షరం/గణపురం:** సాంఘిక వారోత్సవాలలో భాగంగా శ్రీ నారాయణ హైస్కూల్ పిల్లలు ప్లాస్టిక్ కవర్, బ్యాగులను నివారించండి మరియు నిషేధించండి అనే అంశంపై గణపురం బస్టాండ్ జంక్షన్ వద్ద ర్యాలీ, ఫ్లాష్ మాబ్ డ్యాన్స్‌లో పాల్గొన్నారు. ఘన్‌పూర్‌లోని మార్కెట్ నుంచి పెట్రోల్ పంపు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌ను నివారించి మన మాతృభూమిని కాపాడుకోవడంపై చిన్నారులు బ్రోచర్‌లను పంపిణీ చేశారు. భూమిని కాపాడండి, మన ప్రాణాలను కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ప్రజలు, దుకాణదారులు తమ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని కోరారు. గణపురం ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి నిషేధించి గణపురంను ఆదర్శ గ్రామంగా మార్చాలని కోరారు. చైర్మన్ రవి, కరస్పాండెంట్ భాను చందర్, ప్రిన్సిపల్ స్రవంతి, సిబ్బంది చారి, కార్తీక్, రాజేష్, యాకుబ్బాషా, రాజమల్లు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఘన్‌పూర్ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి నిషేధించాలని, ఘన్‌పూర్‌ను ఆదర్శగ్రామంగా మార్చాలని కోరారు.

## కాసుల లక్ష్మీ పూజ స్టోర్స్‌నీ ప్రారంభించిన దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కాసుల జ్యువెలర్స్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కాసుల లక్ష్మీ పూజ స్టోర్స్ షాప్ ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అనంతరం షాప్ యాజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపే టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మ రెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, ముప్వ సుబ్బారెడ్డి, కక్కర్లే నాగయ్య, లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతూ యువకుడు మృతి




**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 14:** జల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఈరోజు ఏడు గంటలకు ఒక పేద ఇంట్లో కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఒక ప్రాణము బలి కొనడం జరిగింది సంపంగి రమేష్ పెద్ద కుమారుడైన రాకేష్ అనే వ్యక్తి 16 సంవత్సరాలు ఉదయము సెల్ చార్జింగ్ పెడుతు న్నటువంటి క్రమంలో సెల్ చార్జ్ పిన్నుకు కరెంటు వచ్చి ప్రమా దవశాత్తు కిందపడి అతను చనిపోవడం జరిగింది ఈ నిర్లక్ష్యానికి కారణము ఒక ట్రాన్స్ఫారం నుండి ఎన్ని సంవత్సరాలు చేపిన కూడా దాన్ని మార్చకపోవడం కరెంటు వాళ్ళది నిర్లక్ష్యంగా భావించి ఈ నిర్లక్ష్యానికి కరెంటు వాళ్ళు బాధ్యులుగా భావించి ఆ పేద కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఒక 20 లక్షలు ఆర్థిక సాయం చేయాలని జల్లి గ్రామం నుంచి జక్కా అశోక్ , యాట సుధాకర్, వంగ పండ్ల పెద్దరాజు, ఎండి ఖాదర్, ఎట్ట బోయిన కుమార్, అంబాల ప్రవీణ్, పోలిశెట్టి చిరంజీవి, కోరుకుంటూ, తుమ్మేటీ సుధాకర్, సంగెం రమేష్, బాధిత కుటుంబాన్ని త్వరగా ఆదుకోవాలని కోరుకోవడం జరిగింది.

# కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 14:** తొర్రూర్ వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ గణేష్ స్కానింగ్, డయాగ్నోస్టిక్స్ దంత వైద్యశాల హాస్పిటల్ ను శనివారం డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, తొర్రూరు డివిజన్ చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అందుబాటులో స్కానింగ్, డయాగ్నొస్టిక్ మరియు దంత వైద్య సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. కోవిడ్ లాంటి విపత్తుల పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారని, వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ తేజావత్ గణేష్, డాక్టర్ భూక్య స్పందన, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, డాక్టర్ కిరణ్ నాయక్, తేజావత్ జమ్మి దస్రు



నాయక్, నాయకులు నరేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, బిక్షం గౌడ్, బానోత్ ప్రవీణ్, రాంబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు చారిత్రాత్మకం

- వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ వినోద్ కుమార్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 14:** వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం చారిత్రాత్మకమని వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ వినోద్ కుమార్ లు అన్నారు. వసతి గృహాల్లో డైట్ చార్జీలు 40 శాతం పెంచడాన్ని హర్షిస్తూ శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు వీలు కలిగిందన్నారు. డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులు బాగా చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7.65 లక్షల మంది విద్యార్థులకు మేలు జరిగిందన్నారు. విద్యార్థులకు పోషకాహార లోపం అధిగమించేందుకు డైట్ చార్జీల పెంపు దోహదపడిందన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) డిసెంబర్ 14:** తొర్రూర్ పట్టణంలోని శనివారం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఏర్పాటుచేసిన నూతన గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ సేవలను 10 లక్షలకు పెంచినట్టు తెలిపారు, తొర్రూర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండీ మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం, హెచ్ ఓ గుండాల మురళీధర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, హాస్పిటల్ నిర్వాహకులు పంతం సురేందర్, దుర్గం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం







**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 15:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు అందించే డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కార్యక్రమం మండల కేంద్రం లో బిసి హాస్టల్ ఎస్సి హాస్టల్ నూతన డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డీఎస్ఓ ప్రేమ్ కుమార్. ఎంపీడీవో కే మాధవి. డిప్యూటీ తాసిల్దార్ సంజీవ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల యొక్క డైట్ మెను చార్జీలను 40% పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు కావున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు సభకు హాజరైన వారిని ఎంతో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అఖిల్ బీసీ హాస్టల్ వార్డెన్ నూకల యాలాద్రి. ఎస్సీ హాస్టల్ వార్డెన్ పగిడిద్దరాజు. తోపాటు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు

## చదరంగం ఆటలో సీనియర్ నిర్ణేతగా షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్

- సీనియర్ నిర్ణేతగా ఎన్నికవ్వడం ప్రతి చెస్ కోచ్ ఒక కల
- సాధించినందుకు గర్వంగా ఉందన్న షాద్ నగర్ అకాడమీ కోచ్ వానరసి జగన్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్14:** ఎత్తులకు పై ఎత్తులు వేసి ఎదుటివారిని చిత్తు చేసి గెలవడమే చదరంగం ఆట యొక్క ప్రత్యేకత. అలాంటి ప్రత్యేకమైన ఆటలో కోచ్ గా ఉంటూ న్యాయ నిర్ణేతగా ఎన్నిక కావాలనేది చదరంగం ఆట యొక్క ప్రతి కోచ్ కు ఉంటుంది. అలాంటి ఒక అవకాశాన్ని అందిపుచ్చుకొని సీనియర్ న్యాయ నిర్ణేతగా టైటిల్ అందుకోవడం మన షాద్ నగర్ వాసికి దక్కింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన షాద్ నగర్ చెస్ కోచ్ వానరసి జగన్ గత నెల ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లో ఓ హెూటల్లో నవంబర్ 30, డిసెంబర్ 01 రెండు రోజుల పాటు జరిగిన చెస్ న్యాయం నిర్ణేతల (ఆర్బిటర్) సదస్సులో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకుని పరీక్ష రాయడం జరిగింది. అనంతరం డిసెంబర్ 12 గురువారం నా నిర్ణేతల ఫలితాలు విడుదల చేయడం జరిగింది. ఈ ఫలితాలలో షాద్ నగర్ కి చెందిన చెస్ కోచ్ వానరసి జగన్ ఉత్తమ ప్రతిభ ఘనపరిచి (SNA) సీనియర్ నేషనల్ ఆర్బిటర్ గా టైటిల్ ని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చెస్ క్రీడాకారులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. చెస్ టోర్నమెంట్ సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలను తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ నిర్ణేతలు అనంతరామన్, పాల్, వివరించి తనకు టైటిల్ పొందడంలో సహాయపడినందుకు షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జానంపేట గుండుకేరి హనుమాన్, శివాలయం దేవాలయాల పునః నిర్మాణానికి సహకరిద్దాం

- ఆలయ నిర్మాణానికి దాతల సహాయం
- బీమారం వీరేశం 101,000/-
- కొక్కునూరి ప్రవీణ్ 41,000/-
- 7వ వార్డ్ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు 11,000/-
- బిఎ ఆమ్ డిగ్రీ కళాశాల నాగరాజు 11,000/-





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్14:** ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదనీ ఇది ఒక నిర్దిష్ట మార్గం అనీ అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయని అందులో ఆధ్యాత్మిక చింతన ఒకటని దాతలు వారి భక్తిని చాటుకున్నారు. జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ మరియు శివాలయం నిర్మిస్తున్న దేవాలయాల పునర్నిర్మాణానికి దాతలు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది – అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అను మానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక కమిటీ నాయకులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినంద నీయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు.

## వికాస్ ఒకేషనల్ విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ

- ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను పరిశీలించిన ఈ.ఓ శ్రీధర్ సుమన్




**తొలి అక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాలలో ఆన్ జాబ్ ట్రేనింగ్ కోసం మండలంలో ఉన్న పలు ఆసుపత్రిలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులను శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులతో అయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య రంగం అత్యంత వెగంగా దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు శిక్షణ సమయంలో తక్కువ ఖర్చుతినే వైద్య శాఖలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆసుపత్రిలో వైద్యం చేసే రోగుల అనారోగ్య సమస్యలను రికార్డులో రాసుకోని పలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద్ రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, డైరెక్టర్ నాగరాజు, పలు ఆసుపత్రుల వైద్యులు, పార్థు, రమణరెడ్డి, ఆర్ఎంపి రమేష్, అశోక్, కళాశాల అధ్యాపకులు రాము, అశోక్, నజీమ, హరిభూషన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల పురవీధుల్లో ద్విచక్ర వాహనాల్లో ర్యాలీ

**• అట్టహాసంగా ప్రారంభమైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 14:** ఆనాటి మరువని మదర స్మృతులు మరి ఎన్నెన్నో అని ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులను పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. అంతకు మునుపు ద్విచక్ర వాహనాలలో పూర్వ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు గ్రామ ప్రజలను ఆలోచింపజేసింది. తొలత సరస్వతీ దేవికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా విద్యార్థులు సాధిక్. శేషు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజసేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు సమాజ సేవకు కొంత ఏమైనా సేవలందించడానికి మనమందరం ముందుకు రావాలని కోరారు. నాటి జ్ఞాపకాలను నేడు తీపి గుర్తుగా నెమరు వేసుకున్నారు అందరు స్నేహితులు. అనతి కాలంలోనే 34ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలవడం సంతోషానికి అవధులు లేవన్నారు. అందరి కళ్ళలోనూ చెప్పలేని ఆనందం చిన్ననాటి మిత్రులు కలుసుకొని వారి ఆనందానికి హద్దులు లేవన్నారు. అందుకు కుటుంబ సమస్యలు ఇతర ఇబ్బందులును అప్యయంగా పలకరించారు.



ఒకరినొకరు గురించి చిన్ననాటి మధుర స్మృతలను, ఆనాటి చిలిపి చేస్తాలను గుర్తు చేసుకున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి సంబరాల్లో ఎంతో ఆనంద ఉత్సవాల మధ్యన రోజంతా ఆత్మీయ కలయక గడిపారు. ప్రతి ఏటా స్నేహితులకు కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరి కష్టాల్లో ఓకరు పాలు పంచుకొని విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇలా చిన్ననాటి స్నేహితులంతా కలుసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులలో వివిధ వ్యాపారాల్లో ఉద్యోగాల్లో ఉన్నటువంటి అప్పటి విద్యార్థులంతా ఏకమై ఉపాధ్యాయులు సమక్షంలో అపూర్వ కలయికని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన చేరవేసిన గురువులు కు విద్యార్థులు ఆరాధించారు. వీరికి పూర్వ విద్యార్థులు దృశ్యాల కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. కాగా 34సంవత్సరాల తర్వాత తమ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక జరగడం అభినందనీయమన్నారు. విద్యను అందించిన విద్యార్థులు ఒకే చోటికి చేరడం గత మధురస్మృతులను నెమరు వేసుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. అందరూ ఒకే చోట కలవడమే కాకుండా సమాజానికి తమ వంతుగా విచ్చేసి సహాయాన్ని చేరవసి సేవా సేవకులుగా గుర్తింపు పొందాలని కోరారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నిర్వహణ కార్యక్రమం అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని అని అలాంటి పనిని పూర్వ విద్యార్థులు ఎంతో సమయాన్ని వెచ్చించి అందర్నీ కలపాలని ఆకాంక్షతో ఆత్మీయ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. పూర విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. మేము విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. విద్యార్థులందరూ కలిసి మీ బ్యాచ్ లో అత్యంత ఆర్థికంగా ఆరోగ్యంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని, తమ పాఠశాల అభివృద్ధికి ఏంతో సాయం చేసేలా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాటికి నేటికి ఏనాటికి ఉన్నత స్థాయికి అంతేగాని పొందేలా మంచి ఆణి ముత్యాలును అందించిన గొప్ప కుందుర్పి విద్యాలయం అనడంలో సందేహం లేదు. ఈ కార్యక్రమంలో శంకర్ నవీన్ పూర్ణచందర్ శ్రీనివాస్ కరుణ ఉమా లలిత మాధవి హేమలత.37 మంది పూర్వవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బన్నీ అరెస్టుతో కలత చేందిన అభిమాని" అభి"

**- రెండు రోజుల నుండి అన్నపానీయాలు మానేసిన అభిమాని..- అన్యాయంగా అల్లు అర్జున్‌ను అరెస్టు చేశారు..**





**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 14:**ప్రతి రంగంలో అభిమానులు అంటూ ఉంటారు కానీ ఈ అభి మాని గత రెండు రోజుల నుండి అన్నపానీయాలు మానివేసిఅభిమాని నిరసన వ్యక్తం చేస్తూన్నాడు.సినీ రంగంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులది ఓ ప్రత్యేక ఉంటుదనటానికి నిదర్శనంఈ అభిమానిది.వివరాల్లోకి వెళ్లితే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్ కు చెందిన ముప్పా సుధాకర్, రజిత ల ద్వితీయ పుత్రుడుముప్పా శ్రీశాంక్( అభి ) ఇంటర్ ప్రథమ సంవత్సరం హైదారాబాద్ లో చేస్తున్నాడు.ఇటీవలి పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ తో గత మూడు రోజుల నుండి అన్నపానీయాలు మానేసి అభిమాని రిలీజ్ కోసం ప్రత్యేకంగా ప్రార్ధనలు చేస్తున్నాడు.ఈ సందర్భంగా తొలి అక్షరం ప్రతినిధి తో అభి మాట్లాడుతూ దిగ్భ్రాంతికరమైన సంఘటనలలో హైదరాబాద్‌లోని పుష్ప 2: ది రూల్ స్క్రీనింగ్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించిన కేసులో తెలుగు స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం అన్యాయాన్ని, డిసెంబరు 4న హైదరాబాద్‌లోని ఓ థియేటర్‌లో తన తాజా చిత్రం ప్రీమియర్ షోలో తొక్కిసలాట లాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఈ సంఘటన జరిగిందని. ఈ ఘటనలో 35 ఏళ్ల రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు ఊపిరాడక ఆస్పత్రి పాలయ్యాడని ,సంబంధిత సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ అతని భద్రతా బృందం థియేటర్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అల్లు అర్జున్ ఇంతకుముందు దుఃఖంలో ఉన్న కుటుంబానికి తన సానుభూతిని తెలియజేయగా ఈ కష్ట సమయంలో తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ప్రకటించగా,ఈ ఘటన సినీ పరిశ్రమను,నాలాంటి అభిమానికి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన పూర్తి భద్రతలోపమేనని తేటతెల్లమైందన్నారు.అల్లు అర్జున్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**• పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి**

**• విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి**





**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 14:**పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం "తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం" లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూ ను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదోడి పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోడి పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు.గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలబై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు.విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు.అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధుడిని కుమారునికి అప్పగించిన ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ

**• సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు**

**• వెంటనే స్పందించి అనాధ ఆశ్రమంలో ఉన్న తండ్రిని తీసుకువెళ్లిన కుమారుడు • తన సేవలతో ఆదర్శంగా నిలుస్తున్న రామకృష్ణ**




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 14:**మతిస్థిమితం కోల్పోయి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళుతున్న వృద్ధుడిని కొన్ని రోజుల క్రితం ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ చేరదీసి కొన్ని రోజులు కంటికి రెప్పలా కాపాడి సోషల్ మీడియా ద్వారా వృద్ధుడి వివరాలు తెలియజేశారు. అది చూసిన కుటుంబ సభ్యులు మధిర పట్టణం లోని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ అనాధ ఆశ్రమానికి వచ్చి వారి తండ్రి భీమత నరసింహం 80 గా గుర్తించి ఆనందభాష్పాలతో కుమారుడు భీమత రామకృష్ణ తండ్రిని తీసుకువెళ్లారు. విజయవాడ పట్టణానికి చెందిన నరసింహం కొన్ని రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయాడు. చుట్టుపక్కల ఎంత గాలించిన సమాచారం తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. మతిస్థిమితం కోల్పోయిన నరసింహం వివరాలను సోషల్ మీడియాలో ఆర్కే ఫౌండేషన్ వారు తెలియజేయగా వారి స్నేహితుడి ద్వారా తమ తండ్రి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నాడని తెలిసి సంతోషంతో తండ్రిని తీసుకుని వెళ్లారు. కన్న తల్లిదండ్రులను కూడా పట్టించుకోకుండా నిర్దాక్షిణ్యంగా వదిలి వేస్తున్న ఇటువంటి సమయంలో.. ఒక వృద్ధుడిని కాపాడి సపర్యలు చేసి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణను పలువురు అభినందించారు. ఇటువంటి మానవ సేవా భావాలతో దోర్నాల రామకృష్ణ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైంది

**• అవినీతి లేకుండా కొనసాగే వృత్తి ఇదొక్కటే.. • టీఎస్ యూటిఎఫ్ జిల్లా మహాసభలకు హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • త్వరలో విద్యావ్యవస్థలో భారీ మార్పులు • విద్య వ్యవస్థ ప్రక్షాళనే లక్ష్యంగా ప్రభుత్వము అడుగులు వేస్తుంది**




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్14:** ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని అన్ని వృత్తుల్లో కంటే అవినీతి లేకుండా కొనసాగే వృత్తి ఇదొక్కటేనని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు తల్లి మనకు జన్మనిస్తుంది కానీ ఉపాధ్యాయులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతారనన్నారు విద్యావ్యవస్థ గత పదేళ్లలో విద్య వ్యవస్థ ను దారుణంగా విధ్వంసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ అవినీతికి తావు లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు నిర్వహించిందని బది లీల ప్రమోషన్ లో ఎవరు కూడా వేలెత్తి చూప లేదన్నారు ఉపాధ్యాయులు కేవలం జీతభత్యాలతోనే తమ వృత్తిని కొనసాగిస్తారన్నారు ఉపాధ్యాయులకు సరిపడా సౌకర్యాలు లేవని 317 జీవో వల్ల చాలామంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని విద్యావ్యవస్థలో కచ్చితంగా మార్పులు తీసుకొస్తామన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని ఎంతో గౌరవ గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆన్నారు భారతదేశం స్వతంత్రం అనంతరం భిన్నత్వంలో ఏకత్వంగా రాజ్యాంగంలో విద్యాహక్కు కూడా పొందుపరచుకున్నామని అసమానతలు లేని సమాజం ఏర్పడాలన్నారు ఒక కుటుంబం బాగుపడాలంటే ఆ కుటుంబంలో విద్య పాత్ర చాలా కీలకమన్నారు.




# అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకనే శరణమయ్యప్ప

**- అయ్యప్ప స్వాముల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆర్,ఐ పిట్టల సాంబయ్య**

**తొలి అక్షరం/నెక్కొండ, డిసెంబర్14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పుల్ గ్రామం లో కార్తీక మాసంలో 41 రోజుల పాటు కఠోర దీక్షతో, అయ్యప్ప స్వామి మాలలు వేసుకుని, మండలం పాటు ప్రతిక్షణం అయ్యప్ప నామస్మరణలో మునిగి, కేవలం ఒక్క పూట ఆహారంతో స్వామిని సేవించే అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం చాలా అదృష్టం అని భావిస్తారు. అలాంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పిట్టల భాగ్యలక్ష్మి - సాంబయ్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి భక్త సమాజాన్ని సాదరంగా ఆహ్వానించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిన్న కోర్పుల్ గ్రామ గురు స్వాములు పులి శ్రీనివాస్, గంగపురి చంద్రమౌళి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నెక్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గురు స్వాములు, అయ్యప్ప సాములు రావడం జరిగింది, ఈ అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమంలో పిట్టల భాగ్యలక్ష్మి - సాంబయ్య ఆర్, ఐ,గీసుకొండ మండలం, పిట్టల శివాని- శ్రవణ్ కుమార్, కూతురు సౌజన్య వెంకట్, గ్రామ గురు స్వాములు పులి శ్రీనివాస్, గంగపురి చంద్రమౌళి, బొడ్డుపల్లి శ్రీకృష్ణ, గంగపురి రాము, రవి, భక్తులు,పిట్టల రమాదేవి - ఐలయ్య, పిట్టల స్రవంతి - రాజ్ కుమార్, కొయ్యల స్రవంతి - సుధాకర్,కొయ్యడ లావణ్య- అశోక్, కొయ్యడ సంధ్య -రాజు లు తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలి అక్షరం న్యూస్/చెన్నారావుపేట డిసెంబర్ 14 :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 272 మంది నూతనంగా వివాహం చేసుకున్న వారి తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, చైర్మన్లు,ఆరు మండలాల తహసీల్దార్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, పాల్గొన్నారు.



# పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేదందుకే డైట్ ప్లాన్

- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ
- ఎంజేపీ లో డైట్ ప్రారంభించిన మంత్రులు
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం






**తొలి అక్షరం/గణపురం:**రాష్ట్రవ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలు ఉండాలని, యూనిఫామ్ గా ఉండే విధంగా అన్ని హాస్టల్స్ ఒకే విధమైన ఆహారం అందజేసే డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని గాంధీనగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థినిలకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మన ఆరోగ్యం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం బాగుండాలని అనేక కార్యక్రమాలు చేపడతున్నామని తెలిపారు. ప్రభుత్వం చదువుకు, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నారని, తల్లిదండ్రులు పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడుతుంటే ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. మేము చదువుకోలేకపోయిన మా పిల్లలు బాగా చదవుకుంటున్నారని, భవిష్యత్తులో పెద్ద ఉద్యోగాలు సాధిస్తారని ఆశతో ఉన్నారని తెలిపారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం పిల్లల బంగారు భవిష్యత్తుకు ఆలోచన చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుతోపాటు ఆహారానికి సంబంధించిన విషయంలో నాణ్యత తక్కువ కాకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్ గా డైట్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పౌష్టికాహారానికి సంబంధించి గడిచిన పది సంవత్సరాల కాలంలో డైట్ చార్జీలు పెంచలేదని తెలిపారు. గత డైట్ చార్జీలకు కూరగాయలు, పాలు, నిత్యావసర వస్తువులు మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంచలేదని కానీ తమ ప్రభుత్వం పిల్లలు ఉజ్వల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యా, వైద్యం తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అందుబాటులోకి తెచ్చి విద్యార్థులు అందరూ ఒకటే దగ్గర చదువు కునే విధంగా చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ప్రవేటు పాఠశా లలో లేని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రతి నియోజ కవర్గంలో ప్రతి నియోజకవర్గంలో నిర్మించబోతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కాంప్రమైస్ కాకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కష్టపడి కూలి, వ్యవసాయ పనులు చేకుంటున్నారని, పిల్లలు హాస్టల్లో ఉంటే ప్రభుత్వ చూసుకు ంటుందని నమ్మకం ఉందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాపత్రయం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, అధికారులు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా నిర్లక్ష్యం, నిర్లప్తత అనే పదాలు లేకుండా ప్రభుత్వ అధికారులు రాజీలేకుండా పనిచేస్తారని ఆయన సూచించారు. ఇచ్చిన వాగ్దానాల మేరకు అన్ని మార్పులు తీసుకొస్తున్నామని మార్పు చూపెడతామని చెప్పామని అలాగే మార్పు చూపెడుతున్నామని, భవిష్యత్తులో కూడా అనేక మార్పులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసామని విద్యార్థులు ఇంగ్లీష్ లో చాలా ధైర్యంగా మాట్లాడుతున్నారని భవిష్యత్తులో మంచి అధికారులుగా, శాస్త్రవేత్తలుగా ఐఏఎస్ అధికారులుగా తయారు కావాలని ఆయన సూచించారు.

### పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేదందుకే డైట్ ప్లాన్

### వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ

యావత్ రాష్ట్రంలో అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డైట్ ప్లాన్ రూపొందించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలు ఎదగాలి, శారీరకంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. నెలకు ఆరుసార్లు మాంసాహారంతో కూడిన ఆహారంతో పాటు మెనూలో మార్పు తీసుకురావాలని 10 సంవత్సరాల తర్వాత 40% డైట్ చార్జీలు 200% కాస్మొటిక్ చార్జీలును ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. మన పిల్లలు చదువుతున్నారని ఆ పిల్లలు సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండాలని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని, బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను, హాస్టల్ సౌకర్యాలు, భోజన సౌకర్యాలు మేలైన రీతిలో కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. వైద్యానికి సంబంధించి పేదవాళ్ళు అప్పులపాలు కాకుండా మెరుగైన వైద్య సేవల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాముఖ్యమైనదిగా భావించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు వసతి గృహాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి సౌకర్యాలు పరిశీలిస్తున్నారని అన్నారు. డైట్ లో ఏ విధమైన మార్పు వచ్చిందో పరిశీలించాలని, ఈ మార్పు భవిష్యత్తులో కూడా కొనసాగాలని ప్రతి తల్లిదండ్రులకు ఆకాంక్ష ఉంటుందని, తల్లిదండ్రులకు పిల్లలే బలమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల పిల్లలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రులు మీకున్న సౌకర్యాలు, భోజన వసతులు పిల్లలకు అందించాలనే నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. అధికారులు తరచుగా హాస్టళ్లు తనిఖీ చేస్తూ విద్యా, సౌకర్యాలు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు డైట్ చార్జీలు 40% పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా ఉండేవిధంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యార్థులతో భోజనం చేసి నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత 10 సంవత్సరాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కాస్మొటిక్ చార్జీలను రెండు వందల శాతం పెంచినట్లు తెలిపారు. పిల్లలు భవిష్యత్తు కొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం చార్జీ లు పెంచడమే కాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాబోవు తరాల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం సహకారాలు కల్పిస్తున్నట్లు తెలిపారుల. గత పది సంవత్సరాల్లో పెంచినటువంటి చార్జీలను తమ ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యార్థుల తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ప్రథమ పుత్రుడు హృతిక్ – స్నేహ వివాహ మహోత్సవ నికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రావుల మధుకర్ రెడ్డి, నెక్కొండ మండలం సాక్షి రిపోర్టర్ కూడికాల సుధాకర్ , ఇదునూరి సాయికృష్ణ, కక్కెర్ల నాగయ్య, ఎడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల విద్యార్థులకు నూతనంగా డైట్ మెనూ

**- డైట్ మెనూ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, డిసెంబర్14:** ఇప్పటికే అధికారిక కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచుతూ, భోజనానికి ప్రత్యేక డైట్ మెనూ ప్రకటించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో ఎస్టీ గురుకుల డిగ్రీ మరియు పీజీ హాస్టల్ లో నూతన డైట్ మెనూను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ లింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నీత, ఆర్డీవో సరిత , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నేతలు తిరుపతి రెడ్డి గారు, రఘు నాయక్, నవీన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

**- జిపి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లాం ఎల్లయ్య..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 14:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు వీధులు శుభ్రం చేయూట కాలువలు తీయూట పాఠశాలలు, హాస్పిటల్ రైతు వేదికలు అంగన్వాడీ పాఠశాలలు అన్ని రకాల పనులు,పారిశుద్ధ కార్మికులు చేయడం జరుగుతుందని జీతం బేతేడు పని బారేడు అన్నట్లు కార్మికుల జీవితాలు కొనసాగుతున్నాయని, ఎన్ని వినతి పత్రాలు ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నిరేతీనట్లుగా ఉంటుందని అందుకని ,పెండింగ్ వేతనాలు విడుద లేచేయాలని, ఉద్యోగ భద్ర త కల్పిచాలని, ఈస్ ఐ పి ఎఫ్ సౌకార్యం కల్పించాలని, కనీసవేతనం 26000 ఇవ్వాలని ,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పది లక్షలు ప్రమాద భీమా ఇవ్వాలని, తదితరసమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ ( ఇందిరా పార్క్ ) ఈ నెల 17 డిసెంబర్ కార్మికులంత కదిలీరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చాందు పాషా ఎం .రాము ఎండీ, సుభాన్, జి రాంకోటి ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు మరువలేనివి

- రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ - మల్లాది వాసుదేవ్






**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 14:**ఇటీవల సంభవించిన మున్నేరు పెనువరదలలో సర్వస్వం కోల్పోయిన విద్యా సంస్థలకు ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల రిపేర్లు , ల్యాబ్ నెలకొల్పుట, కోల్పోయిన ఫర్నీచర్ తిరిగి ఆయా సంస్థలకు అందించుట , వంట సామాన్లు అందించుట మొదలగు పనులను రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ దాతల సహాయంతో చేసిన సేవలు అమోఘమని రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ అన్నారు. దాతలు: హైదరాబాదు నెయిల్ లిమిటెడ్ సంస్థ వారు 5 లక్షలు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారు 1లక్ష రూపాయలు , రోటరీ ఇంటర్నేషనల్ ఆర్ఐడి 3150, గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి ద్వారా 10 లక్షల 40,000 వేల రూపాయలు వచ్చాయని తెలిపారు . గవర్నమెంట్ హైస్కూల్ నయా బజార్ కు ( 385 అడుగుల ప్రహరీ గోడ, ఫర్నిచర్ కు ) ఖర్చు 5 లక్షలు (5,00,000/-) , ప్రేయర్ ప్రభుత్వ స్కూల్ కి 2 లక్షల 44 వేల 300 వందల రూపాయలు (2,44,300/-), ప్రభుత్వ జూనియర్ కాలేజీకి 3 లక్షల 87 వేల 600 వందల రూపాయలు(3,87,600/-), రాజీవ్ గృహకల్ప కు 1 లక్ష 96 వేల 800 వందల రూపాయలు (1,96,800), జడ్ పి హెచ్ ఎస్ జలగం నగర్ హై స్కూల్ కి 2 లక్షల 48 వేల 800 వందల రూపాయలు(2,48,800/-), ఎంపీపీఎస్ జలగం నగర్ స్కూల్ కి 64 వేల 500 వందల రూపాయలు (64500/-) , మొత్తం 16,42,000/- రూపాయలను రోటరీ సంస్థ ద్వారా అందించామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రోటరీ గవర్నర్ శరత్ చంద్ర , పీడీజీ సాంబశివరావు , జూబ్లీ క్లబ్ అధ్యక్షులు విసిరెడ్డి బాలకోటి రెడ్డి , డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు , క్లబ్ అధ్యక్షులు ఎన్ రవీంద్రనాథ్ , కార్యదర్శి హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్లీజ్ హెల్ప్ మీ....

- అపహ్నా హస్తం కోసం సీనియర్ జర్నలిస్ట్ ఎదురు చూపు...
- కిడ్నీ సంబంధిత వ్యాధితో నిమ్స్ లో చికిత్సపొందుతున్న జర్నలిస్టు చంద్రమౌళి..







**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 14:**కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని దాతలు అపహ్నాస్తం అందించాలని ఎదురు చూస్తున్న సీనియర్ జర్నలిస్టు వివరాల్లోకి వెళ్ళితే నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిగా కోనసాగుతున్నారు.(నవతెలంగాణ) మండల రిపోర్టర్ గా పనిచేస్తు న్నాడు. ఇటీవల ఆకస్మికంగా అనారోగ్యానికి గురియైయాడు,చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ తరలించగా కిడ్నీ సంబంధిత వ్యాధికి గురియైనట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు.కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు సిఫారసు చేయగా, ఆర్థిక స్తోమత లేక,రోజు వారీ మందులకు,అద్దెగదుల్లో ఉంటు రోజువారి చికిత్స పొందుతూన్నాడు.(కిడ్నీ డయాలసిస్)చేస్తుండగా,ఆర్థిక భారమై ఇబ్బంది పడుతున్నాడు"కాపాడుకుందాం మన వంతు కొంత సహాయం చేద్దాం,ప్రాణాన్ని కాపాడుదాం"ఇక జరిగే చికిత్సకు ఆర్థిక సహాయం చేద్దాం" అంటూ దాతలు ముందుకు రావాలని జర్నలిస్టు చంద్రమౌళి అభ్యార్థిస్తున్నాడు.దయచేసి ఎవ్వరైనా దయ గుణం కల్గిన వారు స్వచ్ఛంద సంస్థ దాతలు మానవత దృక్పథంతో (ఫోన్ పే లేదా గూగుల్ పే మెంబర్ (8179113197)కు మీకు తోచిన సహాయం చేయవలసిందిగా కోరుచున్నారు.

## తాండ్ర వీరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/కేశంపేట్ ,డిసెంబర్14:** ప్రశ్నించే గొంతుక పోరాట యోధుడు, సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి ఇది నెల 9వ తేదీన రోజు అనారోగ్య సమస్యలతో మృతి చెందిన విషయం మనకు అందరికీ తెలిసిందే. తాండ వీరేందర్ రెడ్డి మృతి కి ఈరోజు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ముక్కుసూటి తత్వము ఖచ్చితమైన మనస్తత్వము, రాజకీయాలలో దురంధరుడు, పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించిన న్యాయవాది అంటూ వీరేందర్ రెడ్డిని కొనియాడారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**• విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు • 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ప్రజా ప్రభుత్వం • 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం • గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు • విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి**



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 14:** రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి "మధిర నియోజకవర్గం బోనకల్" లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ధ్రుడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేధస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలనే ఉద్దేశ్యంతో కామన్ డైట్ లాంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం



సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోషపడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడినా పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించినా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే



పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు జరుగుతున్నాయని అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు. గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ.. గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని,ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప... సన్నిధాన ప్రభువే శరణమయ్యప్ప

**• అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి • చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం • ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు • ఆంజనేయస్వామి పల్లకి సేవలో పాల్గొని పల్లకి మోసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి • దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున కాకుండా తన కుటుంబం తరఫున పెద్ద ఎత్తున విరాళం ఇస్తానన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**







**తొలి అక్షరం, షాద్ నగర్, డిసెంబర్ 14:** మెడలో అయ్యప్ప మాలలు వేసుకోవడం, మండలం అంటే 41 రోజులపాటు కఠిన దీక్ష పాటించడం, చల్లటి చలిలో ప్రాతః కాల స్నానమాచరించడం, రోజంతా స్వామి నామస్మరణ భక్తి పారవశ్యంలో తరించడం స్వాముల దీక్ష కార్యక్రమంలో జరుగుతూ ఉంటుంది. ఎంతో భక్తినిష్ఠలతో కొనసాగే దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ గావించడం పూర్వజన్మ సుకృతం, అన్ని దానాలలో అతి గొప్ప దానం. అలాంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఏర్పాటు చేశారు. మొదటగా ఆంజనేయస్వామి దేవాలయంకు విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జరిగిన ఆంజనేయస్వామి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని పల్లకిని మోసి, తదనంతరము భజన భక్తులు ఆలకించిన భజన కీర్తనలకు అడుగులు వేసి ఆటలు ఆడారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని అయ్యప్ప భక్త సమాజం స్వాములు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం అయ్యప్ప స్వాములు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ సందర్భంగా నియోజవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున కాకుండా తన కుటుంబం తరఫున పెద్ద ఎత్తున విరాళాలు ఇస్తానని ప్రకటించారు. తన వంతు సేవగా కఠోర దీక్షను పాటించే అయ్యప్ప స్వాములకు ఒక్క పూటైనా అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి దంపతులతో పాటు పట్టణ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, మొదళ్లగూడ మాజీ సర్పంచ్ ఉమాదేవి, బీఆర్ఎస్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్, షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, పాపిరెడ్డీగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ వావిలాల సుజీవన్, జూపల్లి శంకర్, వన్నాడ ప్రకాష్ గౌడ్ స్వామి, పిల్లి శేఖర్, యాదగిరి, మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి రవీందర్, మాజీ ఎంపిటిసి భీశ్వ రామకృష్ణ, ఎజాజ్. అడ్డు, చెట్ల నరసింహులు స్వామి, మరియు నాయకులతో పాటు అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొని అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పుల్ గ్రామానికి చెందిన చింతల, శ్రీ శే చింతల అశోక్ కుమార్తె నవ్య వివాహానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును చింతల పద్మ వైఫ్ ఆఫ్ అశోక్ కి ఒక లక్ష 116 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, కొయ్యడ రాజు, కొయ్యడ ఐలయ్య, గంగపూరి చంద్రమౌళి,బత్తిని ఎల్లయ్య గౌడ్, ఆత్మకూరు ఎర్ర సారయ్య, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, అన్న బోయిన రాజు, తొగరు రాజు, బోడ్డు చంద్రమౌళి, పులి రాజు, బొడ్డుపల్లి యాకయ్య, పులి రంజిత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు మహిళా సంఘం సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వీరన్న కుటుంబానికి న్యాయం చేయాలి..

**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి..రాస్తారోకో..**




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 14:** రైలు కింద పడి చనిపోయిన గుగులోత్ వీరన్న కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత కుటుంబాని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మహబూబాబాద్ మండలంలోని మల్యాల గ్రామం చోక్ల తండాకు చెందిన గుగులోతు వీరన్న గత 25 సంవత్సరాలుగా నర్సంపేట జిల్లా మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో ఔట్సోర్సింగ్ పిఈటిగా 25 ఏళ్లుగా పనిచేస్తున్న క్రమంలో గురువారం ప్రమాదవశాత్తు గోల్కొండ ఎక్స్ ప్రెస్ లో స్కూల్ పిల్లలను నేషనల్ ప్రోగ్రాం కు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు వరంగల్ రైల్వే స్టేషన్ నందు ట్రైన్ యాక్సిడెంట్ అయ్యి చనిపోవడం జరిగిందన్నారు. గత 25 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్లో పనిచేసే పిల్లలను క్షేమంగా తీసుకురావడం కోసం ప్రమాదవశాత్తు మరణించగా అతని కి ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉండగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అతనికి న్యాయం చేయాలని యశోద గార్డెన్ సమీపంలో బాధిత కుటుంబం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించి వారి కుటుంబాన్ని పరామర్శించి. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ ,చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి ఖమ్మం జిల్లా పాలేరు బి వి రెడ్డి ఫంక్షన్ హాల్లో నెక్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ప్రథమ పుత్రుడు హృతిక్ - స్నేహ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పర్వతగిరి మాజీ జెడ్పిటిసి బానోత్ సింగిల్ లాల్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఎండి అన్వర్ పాషా,చల్లా పాపిరెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి రామచంద్రారెడ్డి, మెర్గు విజయ్, చినూరి కార్తిక్‌లు పాల్గొన్నారు.

